17వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,14 సెప్టెంబర్ 2024


# అత్యాధునిక ఫీచర్స్‌తో బోల్డ్ న్యూ హ్యుందాయ్ అల్కాజర్






**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సాయి స్వర్ణ హ్యుందాయ్ షోరూమ్‌లో బోల్డ్ న్యూ హ్యుందాయ్ అల్కాజర్ ఎస్.యు.వి. కార్ లాంచ్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సాయిస్వర్ణ హ్యుందాయ్ షోరూమ్ జి.ఎం. పవనకుమార్ అధ్యక్షత వహించగా ఎస్.బి.ఐ. మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీధర్ బాబు, రీజనల్ ఆఫీస్ క్రెడిట్ చీఫ్ మేనేజర్ సాయిసరోత్తమ్, ఎస్.బి.ఐ. స్పెషల్ పి.బి.బి బ్రాంచ్ మేనేజర్ ఉమా ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా బోల్డ్ న్యూ హ్యుందయ్ అల్కాజర్ కారును ముఖ్యఅతిథులు శ్రీధర్ బాబు, సాయిసరోత్తమ్‌లు లాంచ్ చేసారు. ఈ సందర్భంగా సాయిస్వర్ణ హ్యుందాయ్ షోరూమ్ జి.ఎం. పవన్కుమార్ మాట్లాడుతూ బోల్డ్ న్యూ హ్యుందాయ్ ఆల్కాజర్ కార్ ఎన్నో అత్యాధునిక ఫ్యూచర్స్‌తోపాటు లెవిల్ 2 అడాస 19 సేఫ్టీ ఫ్యూచర్స్‌తోపాటు 70కిపైగా లేటెస్ట్ ఫీచర్స్ కలిగి ఉందని అల్కాజర్ పెట్రోల్, డిజిల్ వెరియంట్లతో లభిస్తున్నాయన్నారు. ఈ కార్ కస్టమర్స్ టెస్ట్ డ్రైవ్ చేసేందుకు షోరూంలో అందుబాటులో ఉంచామన్నారు.ఈకార్యక్రమంలో నగర ప్రముఖులు కస్టమర్స్, బ్యాంకర్స్, సాయిస్వర్ణ హ్యుందాయ్ షోరూం మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి,రాజమండ్రి రైల్వే స్టేషన్ యొక్క

# మేజర్ అప్ గ్రేడేషన్‌పై సమీక్ష

**ఉమ్మడి గోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** రైల్వే అధికారులతో రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో మేజర్ అప్‌గ్రేడేషన్‌పై చర్చించేందుకు శుక్రవారం విజయవాడలోని డివిజనల్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైల్వే అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు.డివిజనల్‌రైల్వేమేనేజర్, నరేంద్ర ఎ.పాటిల్ అధ్యక్షత నిర్వహించగా సమీక్షా సమావేశానికి రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరిహాజరైయారు.ఈసందర్భంగా అధికారులు మరియు బ్రాంచ్ అధికారుల బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ పురోగతిని గౌరవనీయులైన ఎంపీ పురాందేశ్వరికి వివరించారు.ఈ సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు మరియు తగిన చలామణీ ప్రాంతం మరియు ఇతర అనుమతుల కోసం తూర్పు వైపున భూమిని విడిచిపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన సహాయంపై దృష్టి సారించారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు రైల్వే అధికారులతో కలిసి పనిచేయాలని దగ్గుబాటి పురంధేశ్వరి రాష్ట్ర ప్రభుత్వ అధికారులను ఆదేశించారు.ప్రాజెక్ట్ గడువులను చేరుకోవడానికి సమన్వయంమరియు సకాలంలో అనుమతుల యొక్క ప్రాముఖ్యతను ఆమె వివరించారు. అప్‌గ్రేడ్ చేయబడిన రాజమండ్రి రైల్వే స్టేషన్ ఒక మైలురాయి సౌకర్యంగా ఉంటుందని, ప్రయాణీకులకు సౌకర్యవంతమైన అనుభూతిని అందజేస్తుందని గౌరవనీయ ఎంపీ పేర్కొన్నారు. ముగింపులో నరేంద్ర ఎ. పాటిల్ సమీక్షా సమావేశంలో పాల్గొన్నందుకు గౌరవనీయులైన పార్లమెంటు సభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.పి.ఇ.ఎడ్విన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విట్టల్, సిపిఎం, గతి శక్తి, వి.రాంబాబు, సీనియర్ డిసిఎం,ఎస్.వరుణ్‌బాబు, సీనియర్ డిఇఎన్, కో-ఆర్డినేషన్, ఇతర శాఖల అధికారులు మరియు సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. రూ.284.88 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ప్రయాణికుల కొరకు మెరుగు



పరచడం మరియు స్టేషన్ యొక్క మౌలిక సదుపాయాలను మెరుగు పరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

**నవీకరణ యొక్క ముఖ్య లక్షణాలు:**

1. పడమర వైపు: జి+3 అంతస్తులతో కొత్త స్టేషన్ భవనం
2. తూర్పు వైపు: జి+5 అంతస్తులతో ప్రధాన స్టేషన్ భవనం
3. సివోపిలతో ప్లాట్‌ఫారమ్‌ల పూర్తి కవరింగ్ మరియు ఉచిత మరియు సులభమైన కదలిక కోసం 17 ఎస్కలేటర్లు మరియు 7 లిఫ్టులను అందించడం.

4.సుమారు 300 కార్లు ఉండేలా 4 పాకెట్స్ పార్కింగ్ స్థలాలుఅభివృద్ధి చేయబడుతున్నాయి

5. 24-మీటర్ల వెడల్పు పైకప్పు ప్లాజా, సుమారు 110 మీటర్ల పొడవు 6. కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఇరువైపులా 6 మీటర్ల వెడల్పు

7. భవిష్యత్తులో తూర్పు వైపున అదనపు ప్లాట్‌ఫారమ్‌ను ఏర్పాటు చేయడం 8. బహుళ-స్థాయి కార్ పార్కింగ్ కోసం సదుపాయం.





### వరదబాధితులకు పంపిణీ చేయనున్న

# నిత్యావసర వస్తువుల తనిఖీ

- సామర్లకోటలోని ఏపీఎస్‌డబ్ల్యూసీ గోదామును సందర్శించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా
- ప్యాకింగ్ చేస్తున్న వస్తువుల నాణ్యతను పరిశీలించిన జెసి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలో భారీ వర్షాలు, ఏలేరు ప్రాజెక్ట్ వరదల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్న సామర్లకోటలోని ఏపీఎస్‌డబ్ల్యూసీ గోదామును శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులతో కలిసి సందర్శించారు. వరద బాధితులకు అందించేందుకు ప్యాకింగ్ చేస్తున్న వస్తువుల నాణ్యత జేసీ ఈ సందర్భంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారీ వర్షాలు, ఏలేరు వరద కారణంగా ముంపుకు గురైన బాధిత ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 25 కేజీల బియ్యం, పంచదార, కందిపప్పు, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున పిఠాపురం,గొల్లప్రోలు, యూ.కొత్తపల్లి, తొండంగి, ఏలేశ్వరం మండలాల పరిధిలోని గ్రామాలకు ఈ సరుకులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సిద్ధం చేసిన వస్తువులు ఎప్పటికప్పుడు గ్రామాలవారీగా తరలించి, బాధిత ప్రజలకు అందించాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ.ప్రసాద్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.బాల సరస్వతి, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ రాజు, సామర్లకోట మండలం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లయ్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ విజయబాబు అన్నారు. శుక్రవారం సంఘం సభ్యులు ఏలేశ్వరంలో పర్యావరణ పరిరక్షణపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులోగ్లోబల్ వార్మింగ్ వలన ఆక్సిజన్ కొనుక్కోవలసిన దుస్థితిరాకుండాపర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఆయన కోరారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అనుసూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు నియంత్రించవలసిన బాధ్యత దుకాణదారులకు, ప్రజలకు ఉందన్నారు. పుట్టినరోజు, పెళ్లిరోజు ఇతర ముఖ్యమైన రోజులలోగుర్తుగా ఒకమొక్కనాటడం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాస చక్రవర్తి, రౌతు సహదేవుడు, నారాయణరావు తదితరులు ఉన్నారు.

## సామర్లకోటలోని ఏపీఎస్డబ్ల్యూసీ గోదామును పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జిల్లాలో భారీ వర్షాలు, ఏలేరు ప్రాజెక్ట్ వరదల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాలలో ప్రజలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్న సామర్లకోటలోని ఏపీఎస్డబ్ల్యూసీ గోదామును శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులతో కలిసి సందర్శించారు. వరద బాధితులకు అందించేందుకు ప్యాకింగ్ చేస్తున్న వస్తువుల నాణ్యత జేసీ ఈ సందర్భంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారీ వర్షాలు, ఏలేరు వరద కారణంగా ముంపుకు గురైయ్యిన బాధిత ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 25కేజీల బియ్యం, పంచదార, కంద్దిపప్పు, బంగాళా దుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున పిఠాపురం, గొల్లప్రోలు, యూ.కొత్తపల్లి, తొండంగి, ఏలేశ్వరం మండలాల పరిధిలో లోని గ్రామాలకు ఈ సరుకులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సిద్ధం చేసిన వస్తువులు ఎప్పటికప్పుడు గ్రామాల వారిగా తరలించి, బాధిత ప్రజలకు అందించాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ.ప్రసాద్, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.బాల సరస్వతి, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ రాజు, సామర్లకోట మండలం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ సివిల్ సప్లయ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 'సీతారాం ఏచూరి' మృతి దేశానికి తీరని లోటు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : కమ్యూనిస్ట్ యోధుడు సీతారాం ఏచూరి మృతి దేశానికి తీరని లోటని సిఐటియు వై.రామవరం మండల కార్యదర్శి కె.శాంతిరాజు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి శాంతి రాజు మాట్లాడుతూ కా.సీతారాం ఏచూరి మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. 1986లో ఆయన ఎస్.ఎఫ్.ఐ. జాతీయ అధ్యక్షుడుగా ఉండేవారని, మార్క్సిజాన్ని లోతుగా అధ్యయనం చేసిన కమ్యూనిస్టు, సీఐటీయూ కార్మిక నేత అని అన్నారు. విప్లవోద్యమ నిర్మాణానికి, లౌకిక - ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన ధన్యజీవి అని శాంతిరాజు అన్నారు. రాజ్యసభలో శ్రామిక ప్రజల వాణి వినిపించారని, ఆయన మృతి మొత్తం కమ్యూనిస్టు - సీఐటీయూ, వామపక్ష కార్మిక ఉద్యమానికి, లౌకిక - ప్రజాస్వామ్య ఉద్యమానికి, కార్మిక వర్గానికి తీరని లోటని విచారం వ్యక్తంచేశారు. కా.సీతారాం ఏచూరి మృతికి ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు, సీఐటీయూ నాయకులు సానుభూతిని తెలియజేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో విప్లవ జోహార్లు అర్పించారు. కార్మిక రాజ్యం, సోషలిజం కోసం పోరాటమే నిజమైన నివాళి అని తెలిపారు. అంతే కాకుండా దేశ రాజకీయాల్లో ఉక్కు మహిళగా పేరొందిన ఇందిరా గాంధీ ప్రక్కన నిలబడి ఛాన్సులర్‌గా ఆమె రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేసి ఎంతో ధైర్యం చూపారన్నారు. విద్యార్థి సంఘం బాధ్యతలు చేపట్టిన సీతారాం ఏచూరి యూనివర్సిటీపై తనదైన శైలిలో ముద్ర వేశారని, వామపక్ష భావజాలాన్ని వ్యాప్తికి విశేషమైన కృషి చేశారన్నారు. ఇప్పటికి ఎస్.ఎఫ్.ఐ. పట్టు కొనసాగుతుందంటే అప్పట్లో ప్రకాష్ కారత్ తో కలిసి వేసిన పునాదులే కారణమన్నారు. ఎన్నో పోరాటాలు చేసి ఒక తెలుగు వాడిగా జాతీయ నాయకత్వం వహించడం ఆంధ్ర రాష్ట్రానికి గర్వకారణమన్నారు. విద్యార్థి దశనుండి జాతీయ సీఐటీయూ కార్మిక నేత వరకు ఎంతోమంది నాయకులు దగ్గర గుర్తింపు పొందిన నాయకుడు మన మధ్య లేకపోవడం సీఐటీయూ, కార్మిక వర్గానికి తీరని లోటుగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు, గిరిజన సంఘం నాయకులు జి.మల్లిఖార్జున రావు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కరానికి అధికారులు కృషిచేయాలి - ఎంపీపీ అన్నపూర్ణ



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కరానికి అధికార యంత్రాంగం కృషి చేయాలని ఎంపీపీ కుండా అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం ఆత్రేయపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కుండా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పలువురు ఎంపీటీసీలు సర్పంచులు అద్దె భవనాల్లో నిర్వహణలో ఉన్న అంగన్వాడి భవనాలకు ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాల తరగతుల కేటాయించాలని కోరారు. ఇరిగేషన్ మేజర్ డ్రైన్ ఆక్రమణలు గురవుతున్న డ్రైనేజీ అధికారులు పట్టించుకోవడం లేదని, దానివల్ల పంట పొలాలు ముంపు బారిన పడుతున్నాయని జడ్పిటిసి బోనం సాయిబాబా అధికారుల దృష్టికి తీసుకువచ్చి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పలు గ్రామాల్లో కౌలు రైతులను రెవిన్యూ వెబ్ ల్యాండ్‌లో భూయజమానులుగా రెవెన్యూ అధికారులు నమోదు చేశారని, దీంతో ఈ క్రాప్ నమోదు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని మెర్లపాలెం సర్పంచ్ మెర్ల రాము సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పనిచేసి ఖరీఫ్‌లో రైతులకు ధాన్యం అమ్మకాలకు ఇబ్బందులు లేకుండా ఈ-క్రాప్ నమోదు సక్రమంగా జరిగేలా కృషి చేయాలని కోరారు. సభ్యులు లేవనెత్తిన అంశాల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో నాతి బుజ్జి, తాసిల్దార్ టీ.రాజేశ్వరరావు, వేముల వెంకన్నబాబు, పల్లికొండ మాచరమ్మ, కేతా వరలక్ష్మి, తూము రామకృష్ణ, చక్రదర కాశీ విశ్వనాథం, ఏపుగంటి వీర రాఘవులు, పాలా చినవెంకటరమణ, మెర్ల వీరబాబు, చిర్రా రత్నకుమారి, బందెల రాజేశ్వరి, సమయమతుల సతీ అనసూయ, కుంచే సత్యవతి, సర్పంచులు ముత్తబాతుల రాజు, గెద్దం సుధా, మెర్ల రాము, పాలా నాగేశ్వరరావు, జుజ్జవరపు శ్యామల, గాదిరాజు రామకృష్ణ రాజు, వేముల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం మరణం తీరనిలోటు



కొవ్వూరు, మేజర్ న్యూస్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గొప్ప మేధావి అని ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి యావత్ భారతదేశానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. సుందర్ బాబు అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏచూరి సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా.సుందర బాబు మాట్లాడుతూ సమ సమాజం నిర్మాణం కొరకు విద్యార్థి దశ నుండి ఆయన ప్రయాణం మొదలైంది అన్నారు. అంచెలంచెలుగా ఎదిగి సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శిగా తుదిశ్వాస విడిచిన యోధులు కా"సీతారాం ఏచూరి అని ఆయన ఆశయ సాధన కోసం పార్టీలోని ప్రతి ఒక్కరూ కృషి చేయడమే నిజమైన నివాళి అన్నారు.ఆంధ్ర రాష్ట్ర విభజన సమయంలో రాజ్యసభ సభ్యుడిగా ఏపీ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై ఏచూరి మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారందరూ ఒక రాష్ట్రంగా ఉండాలని కోరిన వ్యక్తి ఏచూరి అన్నారు. రాష్ట్ర విభజనకు సిపిఎం పార్టీ వ్యతిరేకమని పార్లమెంట్ సాక్షిగా తెలిపిన వ్యక్తి ఆయన అన్నారు. అదే సందర్భంలో రాష్ట్ర విభజన నష్టాలను ప్యాకేజీలతో భర్తీ చేయలేరని ఏచూరి స్పష్టం చేశారు. నేటికీ 10 సంవత్సరాల అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విషయంలో అదే కొనసాగుతుందని గుర్తు చేశారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంధం పూజ నరసింహ బాపూజీ మాట్లాడుతూ సిపిఎం సీనియర్ నాయకులు సీతారాం ఏచూరి మరణం బాధాకరం అని ఈ దేశం ఒక దిగ్గజ నాయకుడిని కోల్పోయిందని ఆయన సంతాపాన్ని తెలియజేశారు. కాంగ్రెస్ కార్యకర్త జి.డి.ఎన్.వి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమంలో దోపిడీ రహిత సమాజం కోసం పోరాటాలను ముందుకు తీసుకువెళ్లిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఏచూరి మా తెలుగు వాడిగా చెప్పుకోవడం గర్వకారణమని ఆయన మరణానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కరిమింజికనకారావు, సాజి పల్లిపెంటయ్య, పలక అప్పారావు, పి.చిన్నబాబు, నాగభూషణం, మాసవరపు అప్పలనాయుడు తదితరులు సంతాప సభలో పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

- విద్యర్థులకు మందులు పంపణీ



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** రక్తహీనతతో అధిక శాతం అనారోగ్యాలకు కారణమవుతున్న నులిపురుగు నివారణకు ఆల్బెండాజోల్ మాత్రలను ప్రతీ విద్యార్థికి పంపిణీ చేయాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంఈఓ-2 మోకా ప్రకాష్ అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో పీహెచ్ సి వైద్యాధికారి కె.ఎన్.శ్రీనివాస్ అధ్యక్షతన ఆల్బెండాజోల్ మాత్రలను, పోస్టర్లను ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావుకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 17న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ విద్యార్థికి భోజనం అయిన తరువాత ఆల్బెండాజోల్ మాత్రలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీఎస్ఎన్. మూర్తి, ఎన్.వెంకటేశ్వరరావు, సీఆర్పీలు పి.గోవిందరాజు, నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ అందించే పౌష్టికాహారం తీసుకోవాలి

- సర్పంచ్ రమణి, ఎంపీపీ వెంకటలక్ష్మి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గర్భిణీ స్త్రీలు, బాలింతలు ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారం తోపాటు ఆకుకూరలు, పెరట్లో దొరికే మునగాకులు వంటివి విరి విగా తీసుకోని వైద్యుల సలహా పాటించాలని గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ పరిధిలోని రాజవమ్మంగి సెక్టార్కు చెందిన అంగన్వాడి సెంటర్‌లో సెక్టార్ లెవెల్ పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 1నుంచి 30 వరకు పౌష్టికహార మాసోత్సవాలు ప్రతి అంగన్వాడీ కేంద్రం లో జరుగనున్నట్లుసీడీపీఓ దేవమణితెలిపారు. అంగన్వాడీ సెంటర్ నుంచి ఇచ్చే పౌస్టికహారంతో పాటు మనకు దొరికే తక్కువ ఖర్చు కూడిన ఎక్కువ పోషకాలు వుండే ఆకుకూరలు, కూరగాయులు, పళ్ళు ప్రతి రోజు తీసుకోవాలి అన్నారు. అంగన్వాడీలు తయారు చేసిన పౌష్టికాహార వంటలను సర్పంచ్ రమణి, ఎంపీపీ వెంకటలక్ష్మి, ముప్పన సావిత్రి,, దేవర దేవి, మరి చెట్ల వరలక్ష్మి,తదితర మహిళా నాయకులు రుచి చూసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వెలుగు సీసీ నిర్మల, వి వో లీడర్స్, సెక్టార్ సూపర్ వైజర్ అరుణ లత,హెల్త్ డిపార్ట్మెంట్ సి హెచ్ ఓ రామారావు, ఏ ఎన్ ఎం రత్న కుమారి, సత్య వతి, భవాని, అంగన్వాడీ కార్యకర్తలు, 26 మంది, గర్భిణీ స్త్రీలు పిల్లలు తల్లులు ఉన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల14న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పర్యటన



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఈనెల 14న రాజమహేంద్రవరంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పర్యటించనున్నారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈనెల 14న తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి శనివారం ఉదయం 8 గం. లకువిజయవాడ లో బయలు దేరి ఉ. 10.40 గం. లకు రాజమహేంద్రవరం చేరుకుంటారు. ఉ. 11 గం. నుంచి ఉ. 12గం. వరకు యూనివర్సల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉ. 12 గం నుంచి మ. 2 గం ల వరకు రాజమహేంద్రవరం వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య కళాశాల నిర్మాణాలు, ఆసుపత్రిలోని వసతులను పరిశీలిస్తారన్నారు. తదుపరి వైద్యాధికారులతో సమీక్ష సమావేశన్ని నిర్వహిస్తారు. మ. 2 గం. లకు రాజమహేంద్రవరంలో బయలు దేరి మ. 3 గం.ల వరకు స్థానికంగా ఏర్పాటు చేరిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం మ.3 గం.లకు మధురపూడి విమానాశ్రమం చేరుకొని అక్కడ నుంచి విమానంలో బెంగుళూరు వెళతారు.

# ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది

**- ఏలేరు వరద చూస్తుంటే విజయవాడ గుర్తొస్తుంది**
**- ఏలేరు ఆధునీకరణపై చంద్రబాబు అబద్దాలు చెప్తున్నారు**
**- నీకు పదిహేనువేలు, పదిహేనువేలు అంటూ మహిళలను మోసం చేశారు**
**- మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి**

**పిఠాపురం,మేజర్‌న్యూస్:**వరద ప్రభావితప్రాంతాల్లోప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని,ఏలేరుఆధునీకరణపై చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఏలేరు వరద ప్రభావానికి ముంపునకు గురైన పిఠాపురం నియోజవర్గంలో గల గ్రామాలలోమాజీ సీఎం,వైయస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డిపర్యటించారు.హెలికాప్టర్ ద్వారా పిఠాపురం స్థానిక ఆర్‌బిహెచ్ ఆర్ క్రీడా ప్రాంగణానికి చేరుకుని అక్కడనుండి రోడ్డు మార్గం ద్వారామాదాపురం, ఇసుకపల్లి, నాగులపల్లి, రమణక్కపేట గ్రామాలలో నీటమునిగినప్రాంతాలను,పంట పొలాలను పరిశీలించారు. వరద బాధితులను, రైతులను పరామర్శించి, వారికి కలిగిన నష్టాన్ని ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏలేరు రిజర్వాయర్ దగ్గర పరిస్థితి చూస్తే, విజయవాడ గుర్తుకొస్తోందని, ప్రస్తుత ప్రభుత్వం ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేయలేదని, తుపాన్‌పై ముందే సమాచారం ఉన్నా, ప్రభుత్వంపట్టించుకోలేదని,కనీసంరివ్యూ నిర్వహించలేదని విమర్శించారు.ప్రత్యేక అధికారులను జిల్లాలకు పంపించాలని, కానీ... సీఎం చంద్రబాబు ఆ పని చేయలేదని, సీఎస్ కూడా ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు.సీఎంచంద్రబాబుకుమానవత్వం ఉంటే, మనుషుల విలువ తెలిసి ఉంటే, స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి, ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుని, ముందు జాగ్రత్తలు చేపట్టే వారని, కాని అవేమీ చేయలేదని, అన్నీ గాలికొదిలేశారని అన్నారు.నేనుచంద్రబాబును అడుగు తున్నానని, ఏలేరు రిజర్వాయర్ సామర్థ్యం దాదాపు 23 టీఎంసీలు అయితే... సెప్టెంబరు 1న ఏలేరు రిజర్వాయర్‌కు 9950 క్యూసెక్స్ ఇన్‌ఫ్లో వచ్చిందని, ప్రభుత్వం జాగ్రత్త పడి ఉంటే, ఆ మొత్తం కిందకు వదలాలని, ఎందుకంటే దిగువన కాలువ సామర్థ్యం 14 వేల క్యూసెక్స్ గా ఉందని, అలాంటప్పుడు నీరు వదిలి ఉంటే, ఆ కాలువ కూడా పొంగకుండా ఉండేదని, కానీ ప్రభుత్వం కేవలం 300 క్యూసెక్స్ మాత్రమే వదిలిపెట్టిందని, సెప్టెంబరు 4న 5400 క్యూసెక్స్ వస్తే, బయటకు పంపింది కేవలం 300 క్యూసెక్స్ మాత్రమేనని, అయినా రిజర్వాయర్‌లో పరిస్థితిని చూసి,ఏమాత్రంఫ్లడ్‌మేనేజ్‌మెంట్ చేయలేదన్నారు. ఫ్లడ్ ఫ్లో కుషన్ ఏర్పాటు చేయలేదని, పైనుంచి నీరొస్తున్నా నిర్లక్ష్యం చూపారని, కేవలం 300 క్యూసెక్స్ మాత్రమే వదిలారని విమర్శించారు.9వ తేదీ నాటికి ఏలేరు రిజర్వాయర్ పూర్తిగా నిండగా... ఒక్కసారిగా కిందకు 21500 క్యూసెక్స్ నీరు వదిలారని, 10వ తేదీన 25270 క్యూసెక్స్ వదిలారని, అంటే కాలువ సామర్థ్యాన్ని మించి నీరు వదిలారని వివరించారు. ఇది మానవత్వం లేని ప్రభుత్వమని, ప్రజల గురించి అస్సలు పట్టింపు లేదని, అబద్ధాలు చెప్పడంలో సీఎం చంద్రబాబు గోబెల్స్‌కు తమ్ముడుఅవుతాడని,పచ్చి అబద్ధాలు చెబుతాడని, అదే అబద్ధాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కూడా దిట్టని ఎద్దేవా చేశారు. నీకు 15000, నీకు 15000, నీకు 15000 అంటూ మహిళలను మోసం చేశారని, ఆయనకు నిత్యం వంత పాడే మీడియా ఉందని, ఏలేరు వాస్తవాలు ఇలా ఉంటే.. ఏలేరు ఆధునికీకరణపైనా చంద్రబాబు అబద్ధాలు చెప్పారని, ఏ కెనాల్ ఆధునికీకరణ అయినా, అందులో నీళ్లు లేనప్పుడు, క్రాప్ హాలీడే ప్రకటిస్తే తప్ప, అది సాధ్యం కాదని, తొలుత ఏలేరు కాలువ ఆధునీ కరణను 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్సార్ చేపట్టారని, రూ.38 కోట్లతో పనులు చేపట్టారని, ఆ తర్వాత ఎవరూ ఆ పని చేయలేదన్నారు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక, అంచనాలు పెంచారు తప్ప, పనులు మాత్రం చేయలేదని, నిజానికి అప్పుడు రిజర్వాయర్‌లో నీళ్లు కూడా పెద్దగా లేవని, 2015లో అంచనాలు రూ.295 కోట్లకు పెంచినా, పనులు పూర్తి చేయలేదని, మా ప్రభుత్వం వచ్చాక,వరసగా వర్షాలు కురవడంతో, కాలువ ఆధునికీకరణ పనులు వేగంగా చేయలేకపోయామని చెప్పారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 4 ఏళ్లు, వర్షాలు లేవని, అయినా పనులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పాలైనా, ఇప్పుడు కూడా చంద్రబాబు మమ్మల్ని వేలెత్తి చూపుతున్నాడని, ఎక్కడ, ఏం జరిగినా.. దానికి కారణం జగన్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా, ప్రతి దానికి మమ్మల్నే నిందిస్తున్నాడన్నారు.



**-ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేశారు : జగన్**

రైతులకు అండగా నిలిచే ఆర్బి కే వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థనలనూ నాశనం చేశారని, రైతులకు పెట్టుబడి సాయం చేయడం లేదన్నారు. పంటల బీమా ప్రీమియమ్ కూడా కట్టడం లేదని, వ్యవసాయ సీజన్ మొదలైనా వారికి అందాల్సిన సున్నా వడ్డీ పంట రుణాలు ఏమయ్యాయని, పెట్టుబడి సాయం రైతు భరోసా ఏమైందని, రూ.20 వేలు ఇస్తామన్నారు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని జగన్ అన్నారు. రైతులకు పంట నష్టం జరిగితే, గతంలో అన్ని వ్యవస్థలు పక్కాగాఉండేవని,ఆర్బీకేలు, ఇన్సూ రెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఉండేదని, రైతులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని విధాలుగా ఆదుకునే వాళ్లమని కానీ ఇప్పుడు అవేవీ లేవని,గతంలోరైతులకుఎంతవచ్చేది?ఒక్కసారి ఆలోచించాలని కోరారు.

**-ఇప్పుడే కనుక జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే : జగన్**

ఇలాంటి వరద ప్రభావ పరిస్థితుల్లో ఇప్పుడే గనుక జగన్ ప్రభుత్వం ఉండి ఉంటే... రైతులకు పెట్టుబడి సాయం అంది ఉండేదని, సీజన్ ప్రారంభంతోనే సాయం చేసి ఉండేవాళ్లమని, అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేసేవని, గతంలో పంట నష్టం జరిగితే హెక్టార్‌కు రూ.17 వేలు ఇచ్చామని, గతంలో చంద్రబాబు హయాంలో అది కేవలం రూ.15 వేలు మాత్రమే వుండేదని, ప్రీమియమ్ కట్టి ఉండే వాళ్లం కాబట్టి రూ.24 వేల నుంచి రూ.25 వేల వరకు పంటలకు బీమా పరిహారం వచ్చేదని, దాంతో పాటు, పెట్టుబడి సాయం, సున్నా వడ్డీ కింద దాదాపు రూ.5 వేల వరకు.. అన్నీ కలిపి రైతులకు ప్రతి ఎకరాకు దాదాపు రూ.45 వేల వరకు సాయం అంది ఉండేదన్నారు. పిఠాపురం పర్యటన అనంతరం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోడ్డు మార్గం ద్వారా పిఠాపురం స్థానిక ఆర్‌ఆర్ బి హెచ్‌ఆర్ కాలేజ్ గ్రౌండ్కి చేరుకుని హెలికాప్టర్ ద్వారా తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ పర్యటనలో ఆయన వెంట పిఠాపురం నియోజవర్గ వైఎస్‌ఆర్సిపి ఇంచార్జ్, మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీమంత్రి వైఎస్‌ఆర్సిపి కాకినాడ జిల్లా అధ్యక్షులుకురసాలకన్నబాబు,కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీమంత్రి దాడిశెట్టి రాజా,పెద్దాపురం నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి ఇంచార్జ్ దవులూరి దొరబాబు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి ఇంచార్జ్ తోటనరసింహం,రాజానగరం వైఎస్‌ఆర్సిపి ఇంచార్జ్ జక్కంపూడి రాజా,ఇతరముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వ్యవసాయ పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే చినరాజప్ప



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప శుక్రవారం మండలంలోని పెద్దాపురం గ్రామంలో గల ఏలేరు ప్రవాహంలో నీట మునిగిన వ్యవసాయ, ఉద్యానవన పంట పొలాలను వ్యవసాయాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ వరదల వలన నీట మునిగిన పంట పొలాల వివరాలు తెలుసుకుని, ఎకరానికి రూ.10వేల వరకు నష్టపరిహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వరద ప్రభావం వల్ల నీట మునిగిన ప్రతీ రైతు కట్టమూరు రైతు సేవా కేంద్రం నందు ఆధార్ కార్డ్, పొలం పాస్బుఉక్, బ్యాంక్ అకౌంట్ జెరాక్స్‌లు తీసుకువెళ్ళి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయాధికారి కె.సంజయ్‌కుమార్ తెలుపుతూ 10కెజిల యూరియా, 20 కెజిల పొటాష్ బూస్టర్ డోస్‌గా పైపాటుగా జల్లుకోవాలని సూచించారు. దీనిలో భాగంగా ఏలేరు వరదల వలన జగ్గన్న కాలువకు గండి పడిందని కాండ్రకోట నుండి వచ్చే నీరు ఈ గండి వలన తక్కువ వస్తుందని, ఈ నీటి ద్వారా కట్టమూరు, జె.తిమ్మాపురం గ్రామాలలో సుమారు వెయ్యి ఎకరాలు వరి సాగు అవుతుందని, ఈ కాలువను పునరుద్దరించవలసినదిగా రైతులు ఎమ్మెల్యే చినరాజప్పను కొరగా, ఆయన స్పందించి వెంటనే ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకువెళ్ళి గండిని సరిచేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారిణి సుజాత, పలువురు రైతులు, వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు వరద బాధితులకు నిత్యావసరాల కిట్లు సరఫరా

**- ఎంఎస్‌ఓ విజయకుమారి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఏలేరు వరద బాధితుల కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఎస్‌ఓల ఆదేశాల మేరకు కిర్లంపూడి మండలంలో వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువుల పంపిణీ నిర్వహించినట్లు ఎంఎస్‌ఓ విజయకుమారి తెలిపారు. దీనిలో భాగంగా విజయవాడ నుంచి సామర్లకోట గొడౌన్‌కు వచ్చిన నిత్యావసరాల కిట్లను పరిశీలించి, అక్కడ నుండి వాహనాల ద్వారా లబ్దిదారుల ఇండ్లకు నిత్యావసర కిట్లను పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కిట్లులో 25 కెజిల బియ్యం బస్తా, ఒక కెజి పంచదార, ఒక కెజి కందిపప్పు, ఒక కెజి ఉల్లిపాయలు, ఒక కెజి బంగాళదుంపలు, 1లీ. నూనె ప్యాకెట్, వరద బాధితులకు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇప్పటివరకు కిర్లంపూడి మండలంలో 3,200 కిట్లు, పెద్దాపురం మండలంలో 90 కిట్లు లబ్దిదారులకు అందజేసినట్లు ఆమె తెలిపారు.

## నేడు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పనిచేస్తాయి

**- ఎంఇఓలు శర్మ, చౌదరి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం పెద్దాపురం మండల పరిధిలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పనిచేస్తాయని, మండల విద్యాశాఖాధికారులు ఈరంకి ప్రభాకర శర్మ, వి.ఆర్.కె. చౌదరిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ ఆగష్టు 31వ తేదిన అధిక వర్షాల కారణంగా సెలవు ప్రకటనలో భాగంగా 14వ తేదిన యదావిధిగా పాఠశాలలు పనిచేస్తాయని వారు తెలిపారు.

## జగన్ పర్యటన విజయవంతం - కన్నబాబు కీలకపాత్ర



**కాకినాడ,మేజర్ న్యూస్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు పిఠాపురం ఎగ్జిబిషన్ గ్రౌండ్లో హెలికాప్టర్ దిగారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా ఆయన పర్యటన ప్రారంభమైంది. తొలుత పిఠాపురం మండలం మాదాపురంలో పర్యటించారు. అక్కడి నుంచి దారి పొడవున మహిళలు, ప్రజలు ఆయనను ఆపి ఘనస్వాగతం పలికారు. మంగళహారతులు ఇచ్చారు. దీంతో ఆయన పర్యటన 3 గంటలు జాప్యం జరిగింది. మాదాపురం, నాగులాపల్లి, రమణక్కపేట ప్రాంతాలలో జగన్ పర్యటన విజయవంతంలో కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షులు కురసాల కన్నబాబు కీలకంగా వ్యవహరించారు.జన సమీకరణ చేయవలసిన అవసరం లేనప్పటికీ నాయకులను సమన్వయం చేసుకుని జగన్ పర్యటన విజయవంతం చేసేందుకు కన్నబాబు కృషి చేసారు. మూడురోజుల నుంచి ఆయన విజయవాడలోనే ఉన్నారు. జిల్లాలో ముంపులకు సంబంధించిన సమాచారాన్ని ఆయనే నోట్ చేశారు. పూర్తిగా ముంపు ప్రాంతాల పర్యటన కావడంతో ప్రజలు కూడా భారీ ఎత్తున తరలివచ్చారు. జగన్ మీడియాతో మాట్లాడుతున్నప్పుడు కూడా కన్నబాబు స్థానిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆయనకు అందజేశారు.

## గొల్లప్రోలులో భారీ అన్న సమారాధన



**గొల్లప్రోలు,మేజర్‌న్యూస్:** గొల్లప్రోలు పట్టణ కొత్తపేట అంజూరువారి వీధిలో శుక్రవారం గణపతి నవరాత్రులను పురస్కరించుకొని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ జడ్పీటీసీ అంజూర్ రాంబాబు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరవాసులు భారీసంఖ్యలో తరలివచ్చారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన బుద్ధవరపు సతీష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం వాస్తవ్యులు ప్రస్తుతం చెన్నైలో వుంటున్న ప్రముఖ ఆర్కిటెక్ ఇంజనీర్ బుద్ధవరపు సతీష్ 23వ వార్డులో చెరువు గట్టు స్థలంలో నిర్మించబోయే కళ్యాణ మండపం స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ 50 లక్షల రూపాయలు ఎంపి నిధులు దీని నిర్మాణానికి సమకూరుస్తున్నారు. ఈమేరకు సతీష్ సంబంధిత ప్లాన్లు చూసి పలు సూచనలు చేశారు. సోయల్ టెస్ట్ రిపోర్టులను మున్సిపల్ ఇంజనీరింగ్, సచివాలయ సిబ్బంది ఆయనకు అందజేశారు. త్వరలోనే కల్యాణ మండపం ఎస్టిమేట్స్ పంపిస్తానని ఆయన చెప్పారు. ఈ కల్యాణ మండపం పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వుండేలా ప్లాన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తొలుత ఇదే వార్డులో నిర్మాణంలో వున్న త్యాగరాజ గానసభ నిర్మాణం పనులు కూడా సతీష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్ కోలమూరు శివాజీ, 23వ వార్డు కౌన్సిలర్ వైసిపి చీఫ్ విప్ సాయిప్రసాద్ వాడ్రేవు, కౌన్సిలర్లు నల్ల అంజమ్మ, కేత శీను, బాసిన నాగమణి, అంకం శీను, పార్టీ నాయకులు పెంటపాటి శ్రీను, పోతంశెట్టి కృష్ణ, కేతా శ్రీను, కోటి దుర్గారావు, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ కాలేజ్ నందు వైజ్ సిబిఓ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

- ముఖ్య అతిధిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డా.జి.జ్యోతిర్మయి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మహారాణి కళాశాల నందు శుక్రవారం పెద్దాపురం పట్టణ పరిధిలో గల వైజ్ సిబిఓ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం, ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహారాణి కళాశాల ప్రిన్సిపల్ డా. జి.జ్యోతిర్మయి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ "మీకు తెలుసా" ప్రోగ్రామ్‌పై విద్యార్థులకు

## నక్కలకండి గట్టు గండిని పరిశీలించిన జనసేన పార్టీ నాయకులు





గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు పట్టణ శివారు నక్కలకండి కాలువ గట్టు వరద ప్రవాహానికి 40 మీటర్ల గండి ఏర్పడటంతో వేలాది ఎకరాల పంట పొలాలు వరద ముంపుకు గురికావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం ఉదయం పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసు ఆదేశాల మేరకు గొల్లప్రోలు జనసేన పార్టీ నాయకులు బస్సా చిట్టిబాబు, తలారి శ్రీనివాసు, మామిడాల సూరిబాబు, కడారి తమ్మి నాయుడు, ఇరిగేషన్ అధికారులు గండిని పరిశీలించారు. ఈ సందర్భంగా బస్సా చిట్టిబాబు, కడారి తమ్మి నాయుడు మాట్లాడుతూ వరద ప్రవాహిక ప్రాంతమైన గొల్లప్రోలు నక్కల కండి కాలువగట్టు నాలుగైదుచోట్ల తూట్లు తూట్లుగా తెగిపోయి వరద ప్రవాహానికి పలుచోట్ల గండ్లు ఏర్పడ్డాయని, ఈ గండ్ల సమస్యను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ దృష్టికి, పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు తీసుకువెళ్లడం జరుగుతుందని జనసేన పార్టీ నాయకులు చిట్టిబాబు తమ్మయ్య నాయుడు అక్కడి రైతులకు వివరించారు. అలాగే ప్రభుత్వం నక్కలకండి గట్టుపై పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చే విధంగా పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు ఏఈ, డీఈ, జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఇక్కడి రైతులకు, కౌలుదారులకు భరోసా కల్పించారు.

## సీతారామ్ ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సిపిఎం అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా నాయకులు దువ్వా శేషుబాబ్జీ అన్నారు. సిపిఎం పెద్దాపురం మండల కమిటి ఆధ్వర్యంలో యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అధ్యక్షతన సీతారామ్ ఏచూరి సంస్మరణ సభ జరిగింది. ప్రారంభానికి ముందుగా ఏచూరి చిత్రపటానికి దువ్వా శేషుబాబ్జీ కరణం ప్రసాదరావులు పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టుగా మారి ప్రజా ఉద్యమాల వైపు సీతారాం ఏచూరి అడుగుపెట్టారన్నారు. అత్యంత చిన్న వయసులో కేంద్ర కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారని, తరువాత పొలిట్ బ్యూరోకు, సిపిఎం అఖిల భారత కార్యదర్శి స్థాయికి ఎదిగారన్నారు. పార్లమెంట్ సభ్యులుగా రెండు సార్లు పనిచేసి, ప్రజా సమస్యలను రాజకీయ అజెండా మీదకి తీసుకువచ్చారన్నారు. యుపిఏ ప్రభుత్వంలో కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ ద్వారా ప్రజలకు అవసరమైన ఉపాధి హామీ, సమాచార హక్కు చట్టం, అటవి హక్కుల చట్టం తేవడంలో ఎంతో కృషి చేశారన్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టులతో సంబంధాలు కొనసాగిస్తూ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాలకు తొడ్పాటునందించారన్నారు. అత్యున్నతమైన జెఎన్‌యులో మూడు సార్లు అధ్యక్షునిగా పనిచేయడమే కాకుండా నాటి ప్రధాని ఇందిరాగాంధిని జెఎన్‌యు విసిగా రాజీనామా చేయాలని పట్టు పట్టారని తెలిపారు. లౌకిక వాదులను ఐక్యం చేయడంలో దేశంలో రాజ్యాంగాన్ని కాపాడడంలో ఎనలేని కృషి చేశారన్నారు. ఇంత మహోన్నత వ్యక్తి మన జిల్లా వాడు కావడం మనందరికి గర్వకారణమన్నారు. సీతారామ్ ఏచూరి ఆశయాలను మనందరం ముందుకు తీసుకువెళ్ళాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్, కేదారి నాగు, కరణం ప్రసాదరావు, డి.సత్యనారాయణ, బాలం శ్రీనివాస్, కరణం గోవిందు, డి.కృష్ణ, గడిగట్ల సత్తిబాబు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ సీఈఓగా నారాయణమూర్తి





కాకినాడ,మేజర్‌న్యూస్ ప్రతినిధి : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సీఈవోగా పాఠంశెట్టి నారాయణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సీఈఓ గా వ్యవహరిస్తున్న శ్రీరామచంద్రమూర్తి రెవిన్యూ శాఖకు చెందినవారు. బదిలీల్లో భాగంగా ఆయనను పంచాయతీరాజ్ నుంచి రెవెన్యూ శాఖకు సరెండర్ చేశారు. దీంతో ఆయన స్థానంలో ఇంచార్జి సీఈవోగా నారాయణమూర్తిని నియమించారు. నారాయణమూర్తికి జిల్లా పై మంచి పట్టుంది గతంలో ఆయన పిఠాపురం, కరప, కాకినాడ రూరల్ ఎంపీడీవో గా పనిచేసారు ఆయన పదోన్నతిపై కాకినాడ డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా ఇంచార్జి హోదాలో కూడా ఉన్నారు. ఈ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్గా గత నెలలో దివ్యాంగుల శిబిరాలు నిర్వహించి వేలాదిమందికి ఉపకరణాలు పంపిణీ చేసేందుకు కీలకపాత్ర పోషించారు. ఆయన ఈ శాఖలో చేసిన సేవలు ద్వారా మంచి గుర్తింపు పొందారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ఏ ప్రభుత్వంలో ఉన్నా ప్రజలతో కలిసి పనిచేసే మంచి అధికారిగా ఆయనకు పేరు ఉంది. ఈ నేపథ్యంలోనే ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించారు. సీఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ,జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఇన్చార్జి సీఈవోగా నియమితులైన కాకినాడ డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నారాయణమూర్తిని పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డిపల్లి రమేష్, జిల్లాలోని ఎంపీడీవోలు, మండల పరిషత్ కార్యాలయంల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా అభినందించారు. ఆయనను పూర్తిస్థాయి సీఈఓ కొనసాగిస్తారని అధికార వర్గాలు వెల్లడించాయి.

సూర్య
తూర్పుగోదావరి
శనివారం,
14 సెప్టెంబర్ 2024



# ఘనంగా చవితి వేడుకలు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రులను పురస్కరించుకుని చవితి వేడుకలను మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహిస్తూ విఘ్నాలు తొలగించాలి ఆది దేవా అని ప్రత్యేక పూజలు చేశారు. గంగలకుర్రు శివారు గుంటమామిడితోటలో వేంచేసి ఉన్న ఎ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద నెలకొల్పిన చవితి పందిరిలో గోవిందవర్ధుల శ్రీరామమూర్తి (పండు) ఆధ్వర్యంలో భక్తులు గణపతికి హోమాలు, దుర్వార్చన, అభిషేకాలు నిర్వహించారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెం రామాలయం వద్ద వినాయక పందిరిలో విఘ్నేశ్వరుడికి లక్ష గరికపూజ, ప్రత్యేక పూజలు చేశారు. పోతాయిలంకలో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద పూజలు చేశారు. అనంతరం ఈ ఆలయాల వద్ద భారీ అన్నసమారాధనలు చేపట్టారు.

# తూటికాయ కషాయంతో వరిలో దోమ నివారణ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** వరిలో వచ్చే దోమ నివారణకు తూటికాయ కషాయం బాగా ఉపయోగపడుతుందని జడ్‌బిఎన్‌ఎఫ్ ప్రకృతి వ్యవసాయం ప్రతినిధి కుంజం నందిని పేర్కొన్నారు. మారేడుమిల్లి మండలం డి.వెలమలకోట గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పోలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మారేడుమిల్లి మండల వ్యవసాయాధికారి సూచనలు మేరకు ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి కుంజం నందిని 20 లీటర్లు తూటికాయ కషాయం తయారు చేయడం జరిగింది. కాషాయం తయారు చేసే పద్ధతి గిరిజన రైతులకు వివరించడం జరిగింది. వరిలో వచ్చే దోమ నివారణకు తూటికాయ కషాయం వాడే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంకటేశ్వర్లు, ఐసిఆర్‌పి లు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివస్

- **సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ ఒకటవ తేదీ వరకు పక్షం రోజులపాటు "స్వచ్ఛత హి సేవ' కార్యక్రమాలు**
- **యువతను భాగస్వామ్యంతో విజయవంతం చేద్దాం**
- **స్వచ్ఛత హి సేవా కార్యక్రమం మన కార్యాలయం నుంచే నిర్వహించుకుందాం**
- **వ్యర్థాల నుంచి వినూత్నమైన ఆవిష్కరణలు చేపట్టాలి.**
- **శానిటేషన్ డ్రైవ్ ద్వారా ఒక సందేశం ఇవ్వడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి**
- **ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యంతో ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి**
- **కలెక్టరు పి. ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** 'స్వచ్ఛత హి సేవా పక్షం రోజులు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 1వరకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి స్వచ్ఛత హి సేవా 2024 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమం ప్రజల భాగస్వామ్యం – అవగాహన , సంపూర్ణ భాగస్వామ్యం , ఆరోగ్య పరీక్షలు – సామాజిక భద్రత కల్పించడం కోసం స్థానిక సంస్థలు, సమన్వయ శాఖలతో మూడు అంశాలతో కూడి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. పదిహేను రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చెయ్యాలన్నారు. ఏరోజు ఏ కార్యక్రమం చేపట్టాలో రోజూ వారీగా లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని, ఆమేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాల్సి ఉంటుందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్ ఉపయోగం లోనికి తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. స్వచ్ఛత కార్యక్రమం లో మన ఆఫీసు నుంచే పరిశుభ్రత డ్రైవ్ ప్రారంభిద్దాం.. ఆదర్శంగా ఉందామని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. శానిటేషన్ డ్రైవ్ ద్వారా ఒక సందేశం ఇవ్వడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలని కలెక్టరు ప్రశాంతి స్పష్టం చేశారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షేడ్స్ పునర్ వ్యవస్థీకరణ కోసం చర్యలు తీసుకోవాలన్నారు. వాటిని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులతో శాఖలు వారీగా ప్రణాళికలపై అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు.

**–రోజువారీ చేపట్టవలసిన కార్యక్రమాలు :**




17.09.2024 మానవ హారం,శుభ్రతపై మెగా డ్రైవ్ ప్రజా ప్రతినిధులు – ప్రముఖులు – ప్రజలతో సామూహిక పరిశుభ్రత డ్రైవ్‌లు, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆరోగ్య సంరక్షణ, సేవలు

18.09.2024 స్వచ్ఛత పరుగులు – సైక్లాథాన్‌లు – మారథాన్‌లు , బ్లీచింగ్,దోమలనివారణ మందుల పిచికారీనీరునిలిచిపోయే ప్రదేశాలను శుభ్రపరచడం–పారిశుధ్ధ్య కార్మికులకు ప్రథమ చికిత్స శిక్షణ

19.09.2024 –కార్యాలయాలు, విద్యా సంస్థలు & బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛతాప్రతిజ్ఞ ,డంప్‌ల గుర్తింపు మరియు డంప్‌ల తొలగింపు, పారిశుధ్య కార్మికుల గుర్తింపు & మంజూరు పథకాలతో అనుసంధానం

20.09.2024 – ప్లాంటేషన్ డ్రైవ్ 'ఏక్ పెడ్ మా కే నామ్ , డంప్‌ల గుర్తింపు మరియు డంప్‌ల తొలగింపు, పారిశుధ్య కార్మికుల గుర్తింపు & మంజూరు పథకాలతో అనుసంధానం

21.09.2024...స్వయం సహాయక సంఘాల, మెప్మా, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో అవగాహన ప్రచారాలు, ర్యాలీలు & పరిశుభ్రత డ్రైవ్ , పార్కుల శుభ్రపరచడం – నిర్వహణ & అభివృద్ధి , కిట్‌లు & సేఫ్టీ గేర్‌ల పంపిణీ

22.09.2024 – మిషన్ లైఫ్ ప్రచారాలు (సేవ్ ఎనర్జీ & వాటర్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వద్దు, స్థిరమైన ఆహారం) , కాలువలను శుభ్రపరచడం – డీసిల్టింగ్ చేయడం & డ్రైయిన్ నెట్‌వర్క్‌ను డి–క్లాగింగ్ చేయడం , పారిశుధ్య కార్మికులు & వారి కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం.

23.09.2024 – వర్షపు నీటి నిల్వ నిర్మాణాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు,రహదారుల, ఫుట్‌పాత్‌ల శుభ్రత & నిర్వహణ , పారిశుధ్య కార్మికులు & వారి కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం.

24.09.2024 – తాగునీటి నిర్మాణాల శుభ్రత & నిర్వహణపై అవగాహన ప్రచారాలు , డ్రింకింగ్ వాటర్ స్ట్రక్చర్ యొక్క క్లీనింగ్ & సూపర్ క్లోరినేషన్ & అన్ని నీటి నమూనాలను పరీక్షించడం , భద్రత & వ్యక్తిగత రక్షణపై సఫాయిమిత్రలు & వారి కుటుంబాలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం.

25.09.2024 – వీధి నాటకాలు &నాటకాలు , వాణిజ్య & మార్కెట్ ప్రాంతాలను శుభ్రపరచడం , భద్రత &వ్యక్తిగత రక్షణపై సఫాయిమిత్రలు &వారి కుటుంబాలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం.

26.09.2024 – అవాంఛిత యాప్‌లను క్లియర్ చేయడం & గాడ్జెట్‌ల నిర్వహణ కోసం సైబర్ స్వచ్ఛత & డిజిటల్ స్వచ్ఛత , కార్యాలయం & సంస్థాగత భవనాలను శుభ్రపరచడం , పిల్లల సంరక్షణ సహాయ కార్యక్రమాలు & విద్యా స్కాలర్‌షిప్‌ల అభివృద్ధి.

27.09.2024 – వార్డు/గ్రామ సభల నిర్వహణ , పబ్లిక్ స్పేస్‌ల సుందరీకరణ పార్కులు – టూరిస్ట్ పాయింట్లు మరియు ఫ్లై ఓవర్లు & సెల్ఫీ పాయింట్ల ఇన్‌స్టాలేషన్ హై–లో స్ట్రీట్ క్లీనింగ్ డ్రైవ్‌లు, భద్రత & వ్యక్తిగత రక్షణపై సఫాయిమిత్రలు & వారి కుటుంబాలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం

28.09.2024–సాలిడ్‌వేస్ట్ మేనేజ్మెంట్‌ఆస్తులను వాల్ పెయింటింగ్స్‌తో సుందరీకరించడంపై అవగాహన కల్పించాలి, ఫుట్‌ఫాల్ ప్రాంతం & ప్లాస్టిక్,బ్యాటరీ&ఇ–వ్యర్థాల వంటి పునర్వినియోగపరచదగిన పదార్థాల సేకరణ & పారవేయడం, ప్రివెంటివ్ టీకా డ్రైవ్‌లు.

29.09.2024 – పట్టణ , గ్రామాలలో చెత్తను సృష్టించే ఆర్ట్ శానిటేషన్ పార్కులపై అవగాహన , అభయారణ్యాలు – జూ ప్రాంతాలు – బీచ్‌లు & ప్రచార ప్రాంతాలను శుభ్రపరచడం, ఆరోగ్య బీమా నమోదు లో సహకారం.

30.09.2024–మూలాలవిభజన,రీసైక్లింగ్‌పద్ధతులుమరియు కంపోస్టింగ్‌పై విద్యా పబ్లిక్ ప్రదర్శనలు, కమ్యూనిటీ బేస్డ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అవగాహన డ్రైవ్‌లు – ఆరోగ్య బీమా నమోదులో సహకారం.

01.10.2024 – విద్యా సంస్థలలో స్వచ్ఛ హ్యాకథాన్‌ల నిర్వహణ, కమ్యూనిటి, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రపరచడం, చక్కటి భాగస్వామ్యం అయిన శానిటేషన్ కార్మికులు, ఇతరుల గుర్తింపు మరియు సన్మాన కార్యక్రమం ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ సీతానంతం అవార్డుకు శాస్త్రవేత్త ఎన్.బి.వి.చలపతిరావు ఎంపిక



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** స్థానిక ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి, ప్రధాన కీటక శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు డాక్టర్ సీతానంతం ఎక్సలెన్స్ ఇన్ బయోకంట్రోల్ రీసెర్చ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు బెంగుళూరుకు చెందిన అసోసియేషన్ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ పెస్ట్ మేనేజ్మెంట్ ఇన్ హార్టీకల్చర్ ఈకోసిస్టమ్ (ఏపీఎంహెచ్‌ఐ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసెర్చ్ (ఐఐహెచ్‌ఎర్) చీఫ్ ఎడిటర్, పెస్టి మేనేజ్మెంట్ ఇన్ హార్టీకల్చరల్ ఈకోసిస్టమ్ (పీఎంహెచ్‌ఐ) చైర్మన్, ఐసీపీపీ హెచ్ 2024 అవార్డు కమిటీ నుండి డాక్టర్ సీతానంతం అవార్డుకు ఎంపికైనట్లు శుక్రవారం ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఈ నెల 25న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఏయ ఫార్మటికల్ హెల్త్ కేర్ (ఐసీపీపీహెచ్)–2024 ఇనాగ్యురల్ సెషన్ నందు డాక్టర్ జీఎస్. రంద్వా ఆడిటోరియం, ఐసీఏఆర్–ఐఐహెచ్‌ఎర్ బెంగుళూరులో ఈ అవార్డును అందజేసారని చలపతిరావు తెలిపారు. అవార్డుకు ఎంపికైన చలపతిరావును స్థానిక శాస్త్రవేత్తలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తీపర్రులో ముస్లిం సోదరులచే వినాయక చవితి ఉత్సవాలు



పెరవలి, మేజర్ న్యూస్ : తీపర్రు గ్రామంలో ముస్లింల వీధిలో ముస్లింలచే గత పది సంవత్సరాల నుండి వినాయక చవితి ఉత్సవాలు జరుపబడుతున్నాయి. ఈ సంవత్సరం కూడా వినాయక చవితి సందర్భంగా మండపం ఏర్పాటు చేసి మట్టి వినాయకుడిని ప్రతిష్టించి పూజలు చేశారు. ఇలా ముస్లింలు చే పూజించ పడే విగ్నేశ్వర మండపమునకు సెప్టెంబర్ 13వ తేదీ శుక్రవారం తీపర్రు గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి ప్రసాద్ వెళ్లి గణపతిని పూజించి ఉత్సవ కమిటీ వారిని అభినందించి కమిటీ వారికి 5 వేల రూపాయలు నగదు బహుమతిగా అందజేసి స్వామివారి పూజ కైంకర్యములలో పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ఆయుర్వేద వైద్యులు బియ్యం వితరణ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామంలో రెండు వేరు వేరు వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ కార్యక్రమానికిగాను ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ అన్నదాన కార్యక్రమానికి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్వింటాల్ బియ్యాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా ఉత్సవ కమిటీవారికి అందజేయడం జరిగింది. సబ్కా మాలిక్ ఏక్ హై, అందరి దైవం ఒకటే, అందరూ సుఖశాంతులతో ఉండాలని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, సోదర భావాన్ని పెంపొందించుకోవాలని, అందరి సంతోషమే తన సంతోషమని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణంలో జరిపించాలని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రాచూరి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ ఎటపాక బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, రమేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండలంలో పిహెచ్‌సి, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ జాన్ రాజు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవమ్మంగి పంచాయతీ పరిధిలోని ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్, అంగన్వాడి కేంద్రాలను మండల స్పెషల్ అధికారి జాన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అంద చేసే మెనూ పరిశీలించి ఉపాధ్యాయులకు, వార్డెన్లకు సూచనలు చేశారు. అలానే గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రం తనిఖీ చేశారు. స్థానిక పీహెచ్ సి ని తనిఖీ చేసి ఓపి వివరాలు వైద్య అధికారి సుష్మాను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లు వార్డులు పరిశీలించి రక్త పరీక్షలు లేబరేటరీ, పేషెంట్లకు అందించే మందులను పరిశీలించారు. పి హెచ్ సి కి పాపులేషన్ ఎక్కువ కావడంతో ప్రతిరోజు ఓపి నమోదు సంఖ్య ఎక్కువ కావడంతో రాజవొమ్మంగి పిహెచ్ సీని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్గ్రేట్ చేయాలని, ఎమర్జెన్సీ వైద్యం అవసరం అయినట్లయితే గిరిజనులు 100 కిలోమీటర్లు మేర ప్రయాణించి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని స్థానిక ప్రజా ప్రతినిధులు స్పెషల్ అధికారి జాన్ రాజు దిష్టికి తెచ్చారు. ఈ విషయమై ఉన్నత అధికారులకు నివేదిస్తామని జాన్ రాజ్ స్థానిక విలేకర్లకు తెలిపారు. స్పెషల్ అధికారి వెంట ఎంపీడీవో యాదగిరిశ్వరరావు, డిప్యూటీ తాహసిల్దార్ అల్లి సత్యనారాయణ, ఎం ఈ ఓ సురయ్య రెడ్డి,ఏపీఓ సురేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు ఉన్నారు.

## గణపతి నవరాత్రులు సందర్భంగా వైభవంగా కూచిపూడి ప్రదర్శన



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రుల సందర్భంగా ధవలేశ్వరంలోని స్థానిక రథం వీధి నందు యడ్ల మహేష్(రథంవీధి ఫ్రెండ్స్ సర్కిల్) వారు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి మహోత్సవంలో భాగంగా మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమ ంలో భాగంగా శుక్రవారం నాడు శ్రీ శివబాల కుచిపూడి కళానికేతన్ (శ్రీ లలిత) వారి చే భారతనాట్యం కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నృత్య ప్రదర్శన చేసిన పిల్లలకు ధవళేశ్వరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ మరియు వీధిలో పెద్దలచే మెమొంటోస్ ఇవ్వడం జరిగింది.

## టిడిపి ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిన ఇళ్లను పరిశీలించిన హౌసింగ్ అధికారులు



పెరవలి, మేజర్ న్యూస్ : టిడిపి ప్రభుత్వ హయాంలో 2015–2019 మధ్య కాలంలో నిర్మాణం మధ్యలో నిలిచిన ఇళ్లను నిర్మాణం మొదలుపెట్టనీ ఇల్లను గుర్తిస్తూ హౌసింగ్ యాప్ లో పొందుపరిచేందుకు పెరవలి మండలంలోని అన్ని గ్రామాల్లో తిరుగుతున్నట్లు పెరవలి హౌసింగ్ ఏవి ఎం విక్టర్ బాబు తెలియజేశారు. సెప్టెంబర్ 13వ తేదీ శుక్రవారం పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలో కూటమి నాయకులతో కలిసి నిర్మాణం మధ్యలో నిలిచిన ఇళ్లను గుర్తించారు. ఈ సందర్భంగా ఏఈ ఎం విక్టర్ బాబు మాట్లాడుతూ పెరవలి మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మాణాలు చేపట్టి వివిధ రకాలైన కారణాలతో నిలిచిపోయిన ఇల్లు ఉన్నాయా అని ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ఈ సర్వే చేస్తున్నట్లు తెలియజేశారు. ఈరోజు ఖండవల్లి గ్రామంలో అటువంటి వాటిపై ఆరా తీస్తామన్నారు. నిన్న అజ్జరం, తీపర్రు గ్రామాల్లో పర్యటించి నిర్మాణం మధ్యలో నిలిచిన ఇళ్ళను గుర్తించామని ఆయన అన్నారు. ఇలా మండలంలోని అన్ని గ్రామాల్లో తిరిగి నిర్మాణం మధ్యలో ఆగిన ఇల్లను హౌసింగ్ యాప్‌లో పొందుపరుస్తామన్నారు. ఆయన వెంట వర్క్ ఇన్స్పెక్టర్ జోగారావు, రఘుబాబు, కూటమి నాయకులు అతికాల కృష్ణమ్మ, రెడ్డి సత్యనారాయణ, సానబోయిన హనుమంతు, అనుకూల శ్రీనివాస్, పద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం

..తీరు మారని మధ్యాహ్న భోజనం..కుళ్ళిన గుడ్లు..ఉడకని బియ్యం ..స్వచ్ఛంద సంస్థ పేరిట దోపిడీ







అన్నవరం,మేజర్ న్యూస్: గత వైసిపి ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకానికి జగనన్న గోరుముద్దలని పేరు పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. జగనన్న గోరుముద్దలు పేరు తీసేసింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం అని పెట్టింది. అందరూ హర్ష వ్యక్తం చేశారు .అన్నపూర్ణ పేరు పెట్టారు అన్నారు .కానీ ప్రభుత్వం మారింది గాని అక్కడ భోజనం తీరు మారలేదని విద్యార్థులు, తల్లిదండ్రులు వాపోతున్నారు. తుని నియోజకవర్గం తొండంగి మండలంతో పాటు పలు మండలాల్లో మధ్యాహ్న భోజన పథక నిర్వహణను డ్వాక్రా మహిళలకు కాకుండా ఓ స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. స్వచ్ఛంద సంస్థ ముసుగులో భోజన పథకం నీరు గార్చేశారు. విద్యాశాఖ అధికారులు, సంస్థకు చెందిన కొందరు ప్రతినిధులు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో దీనిపై విచారణ కూడా జరిగింది. అయినా విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదు. ఇప్పటికీ ఆ సంస్థ తీరు మారలేదు.తొండంగి మండలం సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేయడానికి విద్యార్థులు భయపడుతున్నారు . ఈ భోజన పథకం కాంట్రాక్ట్ తీసుకున్న ప్రైవేట్ ఏజెన్సీ అయిన బెండపూడికి ఆ సంస్థ భోజనంలో ఇచ్చే గుడ్లు కుళ్ళిపోయి ఉంటున్నాయని విద్యార్థులు వాపోతున్నారు.ఆ భోజనం తినడం వల్ల పిల్లలు అనేక రోగాలకు గురవుతున్నారు. ఈ విషయం పిల్లల తల్లిదండ్రులు పలుమార్లు స్కూల్ హెడ్ మాస్టర్ కి ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది . కొంతమంది పిల్లలు స్కూల్లో భోజనం బాగోక పోవడంతో ఇంటి వద్ద నుంచి భోజనం తీసుకెళ్తున్నారు . ఈ ఏజెన్సీ పై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. గతంలో పలు తనిఖీలు జరిగాయి. అయినా ఈ ప్రైవేట్ ఏజెన్సీ ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థ అంటూ అధికారులను బెదిరిస్తున్నారు అన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వాస్తవానికి మధ్యాహ్న భోజనం చేయడానికి అరగంట ముందు భోజనం తీసుకురావాలి. కానీ పాఠశాల తెరవక ముందే భోజనం అక్కడ పెట్టి వెళ్లిపోతున్నారని ,దీంతో మధ్యాహ్నం తాము భోజనం చేసే సమయానికి అన్నం పాడైపోతుందని, చల్లబడిన ఆహారం తినాల్సి వస్తుందని విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచి, పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు పౌష్టికాహారం అందజేసేందుకు ఏర్పాటుచేసిన ఈ భోజన పథకం ఈ పాఠశాలలో చద్దన్నం తరహాలో మారిపోయిందని చెబుతున్నారు. పాఠశాల తెరవక ముందే భోజనం ఇస్తున్నారు అంటే ముందు రోజు వండరా అన్న అనుమానాలు కూడా తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఇక్కడ భోజనం ఇలాగే ఉంటుందని, కుళ్ళిన గుడ్లు, ఉడకని అన్నం తిని తమ పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మారింది .భోజన పథకం పేరు మారింది .కనీసం ఇప్పుడైనా మంచి భోజనం పెడతారనుకుంటే అదే పద్ధతి కొనసాగుతుందని ఆరోపిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు కాకుండా జిల్లా కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనిపక్షంలో మధ్యాహ్న భోజన పథకాన్ని పూర్తిగా బహిష్కరిస్తామని విద్యార్థులు తల్లిదండ్రులు హెచ్చరిస్తున్నారు

# వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే శిరీష దేవి



కూనవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం లోని వరద బాధితులును ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పరామర్శించడం జరిగింది అందులో భాగంగా బొజ్జ రాయి గూడెం తాళ్లగొమ్ము కోతులుగుట్టరీ హ్యాబిటేషన్స్ సెంటరు కూనవరం టేకులబోరు గ్రామంలో పర్యటించారు ఎమ్మెల్యే ద్రు ష్టికి ప్రజలు వారి బాధలను కష్టాలను తెలియజేశారు. మాకు వరదలు ఈ సంవత్సరం ఇది నాలుగోసారి ఈ వరదలు వల్ల ఎన్నో బాధలు కష్టాలు పడుతున్నావు ఇంకా ఎన్నాళ్లు పడాలి మాకు తక్షణమే పోలవరం ప్యాకేజీ ఆర్ అండ్ ఆర్ పునరావాసం తక్షణమే కల్పించాలని వారు కోరగా ఎమ్మెల్యే స్పందించి నేను ముఖ్యమంత్రితో మాట్లాడి మీ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి మాట్లాడుతాను ఆర్ అండ్ ఆర్ పునరావసం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది దానికి మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు అరుకు పార్లమెంటు అధికార ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు మాజీ ఎంపీపీ ప్రదన కార్యదర్శి పోడియంఅప్పారావు చేలికాని ఉమామహేశ్వరావు గడేసుల రంజిత్ కుమార్ ఎస్టీ సెల్ కార్యవర్గ సభ్యులు సోడే మధు గడ్డిపాటి ప్రసాద్ జగిని విజయ్ జనసేన అధ్యక్షులు దాసరి నరేంద్ర కుమార్ వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు సర్పంచి హేమంత్ కుమార్ బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాయం వెంకయ్య బిజెపి నాయకులు నోముల సత్యనారాయణ కూనవరం మండల ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లేశ్వరం అంగన్వాడి సెంటర్‌లో పౌష్టికాహార వారోత్సవాలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** మల్లేశ్వరం అంగన్వాడీ కేంద్రంలో సెప్టెంబర్ 13వ తేదీ శుక్రవారం పౌష్టికాహార వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొలిశెట్టి రత్నమాల పట్టాభి ఎంపీటీసీ కోటిపల్లి దేవికారాణి వార్డ్ మెంబర్ ఉగ్గిరాల భాగ్యదుర్గ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వి సరోజినీ మాట్లాడుతూ పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా ప్రతి అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు తెలియజేయడంతో పాటు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. తల్లిపాలు తీసుకోవడం వలన వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని అలాగే తల్లికి బిడ్డకు అవినాభావ సంబంధంఏర్పడుతుందని అంతేకాకుండా అనేక రకాలైన రోగాల నుంచి రక్షిస్తుందని అన్నారు. ఆడపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రు లను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వి సరోజిని, ఏఎన్ఎంలు, స్థానిక అంగన్వాడి కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## సామర్లకోటలో పోషకాహార మాసోత్సవాలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : ఐసీడీఎస్ ప్రాజెక్టు అయోధ్య రామపురం సెక్టార్‌లో సామర్లకోటలో పోషకాహార మాసోత్సవాలు శుక్రవారం నిర్వహించడం జరిగింది మనుషులు జీవించాలంటే ఆహారం ఎంత అవసరమో ఆరోగ్యంగా ఉండాలంటే సమతల ఆహారం పౌష్టికాహారం అంతే అవసరమని పాజెక్ట్ డైరెక్టర్ జీ ఉష అన్నారు .ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన చేసి వారికే అన్ని రకాల ఆహార పదార్థాలు తినిపించాలని చెప్పడం జరిగింది. ఆ సమయంలో పిల్లలు లోప పోషణ గురువు అవుతారని వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం తల్లి కి ఎంతైనా ఉందని చెప్పడం జరిగింది. సెక్టర్ సూపర్వైజర్ సత్తార్ బిబి మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు హెచ్బీ పర్సంటేజ్ చాలా తక్కువగా ఉంటుందని దానికి కారణం సమతల ఆహారం తీసుకోపోవడం అని మరొక బిడ్డకు జన్మనిచ్చి వాళ్లని పోషించాల్సిన బాధ్యత తల్లుల మీద ఉంది కాబట్టి వారు తప్పనిసరిగా సమతల ఆహారం తీసుకోవాలని ముఖ్యంగా ఆకుకూరలు దానిలోను మునగాకు చాలా రక్త పుష్టికి అవసరమని వారంలో రెండు సార్లు అయినా తీసుకోవాలని చెప్పడం జరిగింది. అనంతరం తల్లులకు క్విజ్ నిర్వహించడం జరిగింది బహుమతి ప్రధానోత్సవం జరిగింది అనంతరం పోషకాహారం పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు డి.సత్యవేణి, పి.కనకదుర్గ, పి.సత్యకుమారి, ఏ.అమలావతి హెల్పర్లు పాల్గొనడం జరిగింది.